teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## గురుకులాల ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం

- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నోడల్ అధికారుల నియామకం
- ఉన్నత ప్రమాణాలతో వసతులు
- మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులకు ఆదేశాలు



ములుగు | సంపుటి : 04 | సంచిక : 227 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 21 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ' 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## నాంపల్లి సీబీఐ కోర్టుకు మళ్లీ బాంబు బెదిరింపు

- ఈ- మెయిల్ కలకలంతో ప్రాంగణం ఖాళీ
- మూడు రోజుల్లో రెండోసారి
- వరుస బెదిరింపులతో ఉలిక్కిపడ్డ న్యాయస్థానం
- భద్రత కట్టుదిట్టం చేసిన పోలీసులు




02



## టోల్ ప్లాజాల వద్ద నగదు కష్టాలకు చెక్



### 100శాతం డిజిటల్ పేమెంట్స్ నిర్బంధం
### కేంద్ర రవాణా శాఖ కీలక ఆదేశాలు
### ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి నగదు రహిత విధానం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. టోల్‌ప్లాజాల్లో నగదు చెల్లింపులు నిలిపివేసింది. ఇకనుంచి అన్నీ డిజిటల్ పేమెంట్సే ఉండాలని ఆదేశించింది. వచ్చే ఏప్రిల్ 1ర్ నుంచి దీనిని పక్కాగా అమలు చేయాలని కేంద్ర రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసింది. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని ఆదాచేయడం, రుసుముల వసూళ్లలో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఫాస్టాగ్ ద్వారా టోల్‌ప్లాజా నుంచి వాహనాలు వెళ్తున్నప్పటికీ కొన్ని వాహనాలు అప్పటికప్పుడు నగదు చెల్లించి వెళ్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పూర్తిస్థాయిలో నగదు రహిత చెల్లింపులతోనే టోల్‌ప్లాజాలు నడవనున్నాయి. గడువు సమీపిస్తుండటంతో డిజిటల్ చెల్లింపులకు మారేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని వాహనదారులకు అధికారులు సలహాలు ఇస్తున్నారు. ఫాస్టాగ్ లేదా యూపీఐ చెల్లింపుల విధానం వల్ల ప్రయాణాలు వేగవంతమవుతాయి, ఇంధనం ఆదా అవుతుంది. పారదర్శకత వస్తుంది. చిల్లర లేదా రశీదుల కోసం వేచి ఉండవలసిన అవసరం ఉండదని చెబుతున్నారు.



## తెలంగాణలో వాతావరణ మార్పుల హెచ్చరిక

- ఫిబ్రవరి 22 నుండి మూడు రోజుల పాటు భారీ వర్షాలు
- రాష్ట్రవ్యాప్తంగా పిడుగులతో కూడిన వర్షాలకు అవకాశం
- వెదర్ మ్యాన్ బాలాజీ అంచనా

.. వివరాలు 2లో

## ఆధారాలు ఎక్కడ..?

- హార్డ్ డిస్కులు, సీడీలు, పెన్ డ్రైవ్‌లు జతపరచలేదు
- సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో కోర్టు అసహనం
- చార్జ్ షీట్‌ను మూడోసారి వెనక్కి పంపిన కోర్టు



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి పోలీసులు దాఖలు చేసిన చార్జ్ షీట్ను నాంపల్లి కోర్టు మరోసారి రిటర్న్ చేసింది. ఇప్పటికే రెండుసార్లు ఇదే కేసులో చార్ష్న కోర్టు వెనక్కి పంపిన విషయం తెలిసిందే. పోలీసులు సమర్పించిన చార్ష్న పరిశీలించిన కోర్టు, కేసుకు సంబంధించిన

మిగతా 2 లో



## దేశానికి ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ అవసరం

- ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదన
- చారిత్రక మలుపుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

.. వివరాలు 2లో

## ప్రవాహం ఉన్నా మోటార్లు ఎందుకు ఆపారు..?

### దేవాదుల మోటార్లు బంద్ చేయడంపై హరీష్ రావు ఆగ్రహం
### ఏపీకి నీళ్లు వదిలేందుకే బంద్ చేశారని ఆరోపణ



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): అప్పుడైనా, ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల పాలిట శాపమే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. హాసనుపర్తి మండలం పరిశీలోని దేవాదుల పంపు హౌస్ పనులను శుక్రవారం పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఏపీకి నీళ్లు వదిలేందుకే దేవాదుల మోటార్లు బంద్ పెట్టారా? అని అన్నారు. గోదావరిలో ప్రవాహం ఉన్నా ఎందుకు లిఫ్ట్ వాడడం లేదని ప్రశ్నించారు. బడ్జెట్ లో చెప్పిన 12 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం ఏమైంది? అని మాజీ మంత్రి హరీష్ రావు నిలదీశారు. రెండున్నరేండ్ల పాలనలో తట్టెడు

మిగతా 2 లో



## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు సిరులు

### టన్నుకు రూ. 25 వేల ధర ప్రకటించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (తీన్మార్ న్యూస్): ఆయిల్ ఫామ్ టన్నుకు రూ. 25 వేల మద్దతు ధర కల్పిస్తామన్నారు మంత్రి తుమ్మ లనాగేశ్వర్ రావు. వరిపొలం కాకుండా ఆ యిల్ ఫామ్

మిగతా 6 లో

## డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

### సామాన్యుడి చెంతకు కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ
### ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, చెయిన్‌లతో నూతన పాలన



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రైజింగ్

మిగతా 6 లో



## ప్రతిపక్షంగా బీఆర్ఎస్, బీజేపీ విఫలం

"రాష్ట్రంలో ఆ పాత్ర మాదే"

కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

.. వివరాలు 2లో



06

## కస్తూర్బా గురుకులంలో ఫుడ్ పాయిజన్ కలకలం

- 22 మంది విద్యార్థినిలు, ఉపాధ్యాయులకు అస్వస్థత
- టిఫిన్ తిన్న తర్వాత వికటించిన ఆరోగ్యం
- ఉపాధ్యాయుల్లోనూ వాంతులు, విరేచనాలు



## తిరుమల లడ్డూ కల్తీ వివాదం

- విచారణకు ఏకసభ్య కమిషన్ ఏర్పాటు
- రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్ కుమార్‌కు బాధ్యతలు
- 45 రోజుల్లో నివేదికకు ఆదేశం
- టీటీడీ ప్రక్షాళన దిశగా అడుగులు

06

# కోట్ల రూపాయలతో బోర్డు తిప్పు పెరుమాండ్ల

**బాధితుల ఆందోళన, పోలీసులకు ఫిర్యాదు**

**అండగా నిలిచిన బహుజన సంక్షేమ సంఘం**

**సత్వర న్యాయానికి డిమాండ్**






శాయంపేట, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): నమ్మిన వారిని నట్టేట ముంచి, చిట్టీల పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి పెరుమాండ్ల చిట్ ఫండ్ యజమాని పెరుమాండ్ల కిషోర్ రెడ్డి పరారైన ఘటన శాయంపేట మండల కేంద్రంలో కలకలం రేపింది. పేద ప్రజల కష్టార్జితాన్ని కాజేసి, ఐపీ పేరుతో తప్పించుకోవాలని చూస్తున్న కిషోర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**ఘటన వివరాలు:**

శాయంపేట మండల కేంద్రంలో పెరుమాండ్ల చిట్ ఫండ్ పేరుతో కిషోర్ రెడ్డి గత కొంతకాలంగా చిట్టీలు నిర్వహిస్తున్నారు. తమ పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ల కోసం, గృహ నిర్మాణాల కోసం రూపాయి రూపాయి కూడబెట్టుకున్న వందలాది మంది పేద ప్రజలు ఈ చిట్ ఫండ్‌లో డబ్బులు దాచుకున్నారు. అయితే, కోట్లాది రూపాయలు వసూలు చేసిన కిషోర్ రెడ్డి, బాధితులకు సొమ్ము చెల్లించకుండా మొండిచేయి చూపడమే కాకుండా, ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం.



**బహుజన సంక్షేమ సంఘం మద్దతు:**

ఈ బాధితులకు బాసటగా నిలిచిన బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్, శుక్రవారం శాయంపేట పోలీస్ స్టేషన్‌లో బాధితులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కీలక ఆరోపణలు చేశారు.

బినామీ ఆస్తులు: ప్రజల దగ్గర వసూలు చేసిన సొమ్ముతో కిషోర్ రెడ్డి తన కుటుంబ సభ్యులు, బినామీల పేరు మీద భారీగా ఆస్తులు కొనుగోలు చేశారని ఆరోపించారు.

పాస్‌పోర్ట్ రద్దు డిమాండ్: నిందితుడు విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని, తక్షణమే అతని పాస్‌పోర్ట్‌ను రద్దు చేసి, లుకౌట్ నోటీసులు జారీ చేయాలని పోలీసులను కోరారు.

**చట్టపరమైన చర్యలు:**

నిందితుడిని అరెస్ట్ చేసి, అతని ఆస్తులను జప్తు చేయడం ద్వారా బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు గజ్జి శ్రీనివాస్, సిలువేరు శ్రీనివాస్, పరకాల రవి, రత్నమాల, వినయ్, వీణాచారి, రఘుపతి రెడ్డి, శ్రీవాణి తో పాటు నాయకులు మొగ్గం సుమన్, విజయ్, సుధాకర్ తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.


# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు సిరులు

మొదటి పేజీ తరువాయి

వేసుకుని చూస్తే లాభదాయకంగా ఉంటుంది. ఆయిల్ ఫామ్ వల్ల అధిక లాభాలు ఉన్నాయన్నాని అసలు నష్టం ఉండదని చెప్పారు. అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ లు ఏర్పాట్లు చేస్తాంమన్నారు. హిందూస్తాన్ కంపెనీ తో టయప్ చేసుకోని ఆయిల్ ఫామ్స్ ముందుకు సాగుతుందన్నారు. టన్నుకి 25 వేల రూపాయలు ఇప్పిస్తామన్నారు. హిందూస్తాన్ కంపెనీ గురించి మనకు తెలుసు ఎక్కువ శాతం ఉత్పత్తి ఉన్నా కంపెనీ. కొన్ని పంటల వల్ల రైతు బతకలేకపోతున్నాడని చెప్పారు. అందుకే ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులు సంతోషంగా ఉంటారని చెప్పారు. కామారెడ్డి జిల్లాలో ఫామ్ ఆయిల్ పంట మార్కెటింగ్ హిందూస్తాన్ కంపెనీ చూసుకుంటుందన్నారు తుమ్మల.

**30 ఏండ్ల దాకా దిగుబడి**

ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తాయి. నాలుగో సంవత్సరం నుంచి రైతుకు పంట చేతికి వస్తుంది. మొదటి నాలుగు సంవత్సరాల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నది. మొదటి మూడు సంవత్సరాలు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవచ్చు. నాలుగో సంవత్సరం నుంచి పంట దిగుబడి వస్తుంది. ఎకరాకు కనీసం 10 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి పొందవచ్చు. చెట్టు పెరిగే కొద్దీ మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకూ దిగుబడి సాధించవచ్చు.



**ఎకరాకు రూ.2లక్షల ఆదాయం**


రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగు సంవత్సరాల్లో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం అందిస్తోంది. మార్కెట్‌లో రూ.193 ఉన్న మొక్కలను సబ్సిడీపై కేవలం రూ.20కే రైతులకు సప్లై చేస్తోంది. డ్రిప్ యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోంది.

# దేశానికి ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ అవసరం

హైదరాబాద్, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో ప్రసంగించిన సీఎం, మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని అన్నారు.

**ఈసారి అలాంటి తప్పిదం చేయకూడదు**

ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని ఆయన నొక్కిచెప్పారు. ఏఐ అభివృద్ధి ప్రతి దశలో – సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, అప్లికేషన్లు – భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం–రాష్ట్రాల సమన్వయంతో జాతీయ "ఏఐ వార్ రూమ్" ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు.




**తెలంగాణలో 'ఏఐ స్టార్టప్ విలేజ్'**

ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని అన్నారు. అయితే సరైన రీ–స్కిల్లింగ్, అప్–స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ–ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే "ఏఐ స్టార్టప్ విలేజ్"ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. ఏఐ అభివృద్ధి సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ఆయన కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని ఆయన స్పష్టం చేశారు.

# నాంపల్లి సీబీఐ కోర్టుకు మళ్లీ బాంబు బెదిరింపు




హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలోని సీబీఐ నాంపల్లి కోర్టుకు శుక్రవారం మరోసారి బాంబు బెదిరింపు రావడంతో భద్రత చర్యలు చేపట్టారు. మూడు రోజుల వ్యవధిలోనే ఇది రెండోసారి బెదిరింపులు రావడం గమనార్హం. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కోర్టు సిబ్బందికి ఈ మెయిల్ ద్వారా ఈ బెదిరింపు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. కోర్టులో బాంబు అమర్చామని, టైమర్ సైతం సెట్ చేశామని, పేలబోతుందంటూ దుండగులు ఈ మెయిల్ ద్వారా సిబ్బందిని బెదిరించారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించారు. విచారణకు హాజరైన న్యాయవాదులు, సిబ్బంది, పౌరులను బయటకు పంపించి భద్రతా చర్యలు చేపట్టారు.

**బాంబు, డాగ్ స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు**

బాంబు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ప్రాంగణంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వస్తువుల కోసం ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అనుమానాస్పద వస్తువులు ఆచూకీ లభ్యం కాకపోవడంతో, నకిలీ బెదిరింపులుగా పోలీసులు తెలిపారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుపుతున్నారు. ఇటీవలి కాలంలో వరుసగా వస్తున్న బెదిరింపులతో న్యాయ వాదులు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ బెదిరింపుల వెనుక ఉన్న వారిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ఆధారాలు ఎక్కడ..?

మొదటి పేజీ తరువాయి

కీలక ఆధారాలు సరైన విధంగా పొందుపరచలేదని పేర్కొంది. ముఖ్యంగా హార్డ్ డిస్కు, సీడీలు, పెన్ డ్రైవ్లు వంటి ఎవిడెన్స్ మెటీరియల్ ను చార్జ్ షీట్ కు జతపరచలేదని కోర్టు పేర్కొంది. దీంతో చార్జ్ షీట్ రిటర్న్ చేస్తూ లోపాలను సరిదిద్దాలని ఆదేశించింది. ఈ కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ సహా మొత్తం 23 మందిపై పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. అయితే సమర్పించిన పత్రాల్లో స్పష్టత లేకపోవడంతో పాటు సాక్ష్యాల విషయంలోనూ తగిన బలముందా? అనే అంశంపై కోర్టు సందేహం వ్యక్తం చేసింది.

# తెలంగాణలో వాతావరణ మార్పుల హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ బాలాజీ పేర్కొన్నారు. ఫిబ్రవరి 22 నుండి 24వ తేదీ వరకు రాష్ట్రంలో పిడుగులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 22న సెంట్రల్, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 23, 24 తేదీల్లో సెంట్రల్ తెలంగాణతో పాటు, తూర్పు, ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో తేలికపాటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక ఈ సమయంలో హైదరాబాద్ లోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురురుస్తాయని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఉదయం వేళల్లో చలి వణికిస్తోంది. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఫిబ్రవరి వచ్చినా చలి పంజా విసురుతూనే ఉంది. మరోవైపు మధ్యాహ్నం సమయాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఇక ఇప్పుడు మరో రెండు రోజుల్లో వర్షాలు ఉండటంతో రాష్ట్రంలో వాతావరణంలో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉంది.

# ప్రతిపక్షంగా బీఆర్ఎస్, బీజేపీ విఫలం



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిపక్షాలుగా విఫలమయ్యాయని అందుకే కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండానే ఎక్కువ స్థానాలు గెలుచుకున్నదని ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను తామే పోషిస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఐమాక్స్ ఎదురుగా ఉన్న లేక్ వ్యూ పార్క్‌లో మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహ ఏర్పాటు పనులను శుక్రవారం కవిత పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా చోట్ల ప్రజలు ఏ పార్టీకి మెజార్టీ ఇవ్వలేదని అన్ని పార్టీలను వ్యతిరేకిస్తున్నారని హంగ్ వచ్చిన చోట కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. అలాగే రెండున్నరేళ్లుగా ఫూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు చేయాలని జాగృతి పోరాటం చేస్తున్నదని తమ వరుస పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని చెప్పారు. ట్యాంక్ బండ్ మీద విగ్రహం ఏర్పాటు చేయడం పాక్షిక విజయమేనని అసెంబ్లీలోనూ ఉండాలన్నది తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనిచేయకపోతే జాగృతి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తప్పకుండా ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఒక్క ఫూలే విగ్రహం మాత్రమే పెడుతారా.. సాయిత్రి బాయితో కలిపి విగ్రహం ఏర్పాటు చేస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. అలాగే.. బీసీ రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మున్సిపల్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేదని ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనైనా 42 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

**ఆ విగ్రహం తెలంగాణ తల్లిది కాదు**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులకు ఆమోదం లభించేలా ప్రధాని మోడీపై సీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడి పెంచాలన్నారు. విద్యార్థులను పరీక్షలను కూడా పట్టించుకోకుండా ప్రభుత్వం వరుస ఎన్నికలు నిర్వహిస్తున్నదని ఆరోపించారు. బడ్జెట్‌లో ఏటా బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. బతుకమ్మ లేని తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ తల్లి కాదని ప్రభుత్వం పెట్టే కాంగ్రెస్ తల్లి బొమ్మకు ప్రజల ఆమోదం లభించదని బలవంతంగా ఒక ప్రతీకను ప్రజల మీద రుద్దే ఏ ప్రభుత్వాన్ని ప్రజలు హర్షించరని హెచ్చరించారు. మరోవైపు కార్పొరేషన్ల పదవులు కూడా అగ్రకులాల వారికే ఇస్తున్నారని ఎన్నికల్లో గెలవలేని బీసీ, మహిళ, మైనార్టీలకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వం స్థలం ఇస్తే విగ్రహ ఏర్పాటుతోపాటు నిర్వహణకు అయ్యే ఖర్చు జాగృతి భరిస్తుందని చెప్పారు. స్థలం కేటాయించాలని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరామని ఫూలే జయంతి తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సైతం కోరుతామని స్పష్టం చేశారు.

# మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఉమారాణి బాధ్యతలు

## ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్, మంత్రి పొన్నం



నిజామాబాద్ జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): నిజాంబాద్ నగర్ బాధ్యతలు చేపట్టిన ఉమా రాణి డెప్యూటీ మేయర్ కి అభినందనలు తెలపడం జరిగింది. స్థానిక సంస్థల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలో, 7 కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు అందరు కలిసి 40 రోజుల్లో మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అభివృద్ధికి తీసుకోవడం జరుగుతుంది. 2014 తెలంగాణ బిల్లును రాజ్యసభలో బిల్లు పాస్ చేసుకున్న రోజు, తెలంగాణ ఆకాంక్ష ప్రజల ఆకాంక్ష, 29 రాష్ట్రంగా చిన్న రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధిలో ముందుకు పోవడం జరుగుతుంది. 2047 విజన్ పేరుతో తెలంగాణ ముందుకు పోవడం జరుగుతుంది. నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏదైతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో దాని ప్రకారం ముందు పోవడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకరించాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఉన్న కేంద్ర మంత్రులు ఎంపీలు అందరూ తెలంగాణ అభివృద్ధికి సహకరించాలి. బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. 12 యేళ్ళు అయింది తెలంగాణ వచ్చే బిజెపి పార్టీ ఇప్పుడైనా తెలంగాణపై శీతకన్ను వదిలిపెట్టాలి. సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ సాధించుకోవడం జరిగింది. తెలంగాణ ఇచ్చినందుకు సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. తెలంగాణ కొరకు అసువులు బాసిన ఉద్యమకారులు అందరికీ నివాళులు తెలుపడం జరిగింది. 250 గజాల స్థలాన్ని ఉద్యమకారులకు ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుంది. తెలంగాణ ఉద్యమం కోసం జైల్లోకి వెళ్లినవారు కేసులు ఎదుర్కొన్నవారు ప్రాణాలు అర్పించిన వారందరికీ, వారందరికీ నివాళులర్పిస్తూ వారికి ఇచ్చిన హామీల నెరవేర్చడం జరుగుతుంది, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి మంత్రివర్గములో సబ్ కమిటీ ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుంది.

### మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ

ఈరోజు మేయర్ గా మరియు డిప్యూటీ మేయర్ గా ప్రమాణస్వీకారం చేసిన వారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఒక్క ముదిరాజ్ బిడ్డను ఇక్కడ మేయర్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని ఆదరించిన నిజామాబాద్ నగర ప్రజలకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. నిజామాబాద్ ఇన్చార్జిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక నిధులు తీసుకురావాల్సిందిగా కోరడం జరిగింది. నిజాంబాద్ అభివృద్ధికి కావలసిన నిధులను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈరోజు ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మేయర్గా నూతన బాధ్యతలు చేపట్టిన ఉమారాణిని డెప్యూటీ మేయర్ సాల్మా తహసీన్ ని అభినందించడం జరిగింది. డ్రైనేజ్, సీసీ రోడ్లు నిజామాబాద్ నగరంలో అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఎన్నికలు ముగి సాయి అన్ని పార్టీలు కలిసి పార్టీలకు అతీతంగా నిజామాబాద్ అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ ల అందరికీ అభినందనలు తెలపడం జరిగింది. అరవింద్ కులం పేరుతో మతాల పేరుతో మాట్లాడడం బంద్ చేయండి. ఇప్పుడు ఎక్కడ పార్లమెంట్లో బిజెపి పార్టీ కనబడడం లేదు. ఇప్పుడైనా నిజాంబాద్ అభివృద్ధి తోడ్పడాలని కోరడం జరిగింది.

# కేయు లేడీస్ హాస్టల్ నెలలుగా వాటర్ కొరత

## పట్టించుకోని యూనివర్సిటీ అధికారులు

## ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

## మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



హనుమకొండ కేయు, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలోని పద్మక్షి లేడీస్ హాస్టల్ సి బ్లాక్లో గత మూడు నెలల నుండి వాటర్ రాక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ పిడిస్యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి పద్మాక్షి లేడీస్ హాస్టల్ సి బ్లాక్ విద్యార్థులకు వాటర్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్య పై గత రెండు మూడు నెలల క్రితమే హాస్టల్ డైరెక్టర్ కి రిజిస్టర్ కి జేడీలకు కేర్ టేకర్లకు చెప్పిన పట్టించుకోలేదన్నారు. విద్యార్థులు పక్క హాస్టల్ కి వెళ్లి బకెట్లు పట్టుకొని వాటర్ తెచ్చుకొని వాడుకుంటున్నారన్నారు. ఇంత జరుగుతున్న కూడా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అలాగే హాస్టల్లో వాష్రూమ్స్ శానిటైజేషన్ లేదన్నారు వర్కర్స్ కూడా రెగ్యులర్గా హాస్టల్ సుబ్రపరచడానికి కూడా ఎవరు రావడం లేదన్నారు. ఈ విషయంపై స్పందించిన యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రం ధర్నా చేస్తున్న విద్యార్థుల విద్యార్థి సంఘాల నాయకుల దగ్గరికి వచ్చి రెండు మూడు రోజులలో అన్ని విధాల వాటర్ సౌకర్యం కల్పిస్తానీ హామీ ఇచ్చారు ఏ ఇబ్బందులు వచ్చిన విద్యార్థులు నేరుగా నా ఆఫీసుకు వచ్చి సమస్యలు చెప్పవచ్చన్నారు. అనంతరం మళ్లీ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ రెండు మూడు రోజులలో యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున కూడా యూనివర్సిటీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జస్వంత్ రణదీప్ రాహుల్ సాయి మల్లేష్ పవన్ ప్రవళిక మౌనిక శిరీష అనూష విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): స్థానిక ఐడిఓసిలోని మార్చిలో జరగబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సీఎస్ డోస్ లతో జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో 45 పరీక్షా కేంద్రాలకు గాను 45 చీఫ్ సూపరింటెడ్లు, 45 డిపార్ట్మెంట్ ఆఫీసర్ లకు ఒక రోజు ఓరియెంటేషన్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డి ఈ వో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ఎస్సి పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని 45 పరీక్ష కేంద్రాల్లో 8154 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని ఉదయము 9 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని సెంటర్లలో శుభ్రత, తాగునీటి సదుపాయం, జజుఎ, ట్యూబ్ లైట్, టాయిలెట్, డ్యూయల్ బెంచీలు వాటర్ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారని ప్రశ్నాపత్రాల రవాణా, సీలింగ్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సెంటర్ల సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించబడుతుందని, జిరాక్స్ సెంటర్లు మూసి వేయబడతాయని, సెంటర్ లోకి ఎట్టి పరిస్థితులలో సిఎస్ గాని డివో గాని ఇన్విజిలేటర్ గాని విద్యార్థులు, విధులలో పాల్గొనే ఎవరైనా సెల్ ఫోన్ గాని, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ గాని సెంటర్లోకి తీసుకుపోరాదని సూచించారు. సి ఎస్ డి ఓ లు ఇన్విజిలేటర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇవ్వాలని ఈ సంవత్సరము మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్ష నిర్వహించబడతాయని పరీక్షల మధ్యలో విరామం ఉన్నందున టైం టేబుల్ పై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలని విద్యార్థులు పరీక్షలకు గైహాజరు కాకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏసీజీ ఈ మందుల శ్రీరాములు డి ఎస్ వో అప్పారావు. డి సీ ఈ బీ సెక్రటరీ బాలాజీ, అన్ని మండల విద్యాశాఖ అధికారులు, సి ఎస్ ,డి ఓ లు కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్లు ఎస్బి శ్రీనివాస్ సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు తీపి కబురు



జగిత్యాల, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొనీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీపి కబురు అందించారు తెలంగాణ ఉద్యమంలో తమ సర్వసమును ధారబోసి కేసుల పాలైన జైలు పాలైన ధర్నాలు రాస్తారోకాలు బైండోవర్ కేసులు పాలైన ఉద్యమకారులకు గుర్తింపు లభిస్తుందని ఈ నెలలోనే సబ్ కమిటీ వేయడం జరుగుతుందని వారు స్వయంగా 20.02.26 ప్రకటించడం జరిగినది. ఉద్యమకారులకు శుభ పరిణామంగా భావిస్తూ ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు జవ్వాజి శంకర్ ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు ఉపాధ్యక్షులు,రాగుల రాజు, అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ కుమార్ లు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, శుక్రవారం సాయంత్రం కురవి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ (బాలికల) పాఠశాల, మహబూబాబాద్ పట్టణంలోని మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలురు) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన స్టడీ అవర్ లో జరుగుతున్న కంప్యూటర్, తరగతులను స్వయంగా పరిశీలించారు, పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ పెంచాలని తెలిపారు. నాణ్యమైన డైట్ మెనూ అందించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే స్టడీలో దృష్టి పెడతారని అందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులు వారి మండలాలలో ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీ చేసి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం వార్డెన్, ప్రిన్సిపల్ లకు తగిన సూచనలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పిల్లలకు నూతన డిజిటల్ తరగతులు అర్థమయ్యే విధంగా బోధించాలని తెలిపారు. తాజా స్వచ్ఛమైన ఆహార పదార్థాలను కూరగాయలను వంటలకు ఉపయోగించాలని, వంట సిద్ధం చేసిన తర్వాత కచ్చితంగా ఉపాధ్యాయులు రుచి చూసి పిల్లలకు అందించాలని తెలిపారు, పిల్లలకు అందించే భోజన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ఉన్నారు.

# నిశ్చితార్థ కార్యక్రమాలలో పాల్గొన్న భూపతి రెడ్డి



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బౌరంపేట్ నివాసితులు సరుగారి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె స్పందన-హరినాథ్ రెడ్డి నిశ్చితార్థ కార్యక్రమం మరియు బౌరంపేట్ నివాసితులు ఆర్కెల మల్లేష్ గౌడ్ కుమారుడు శ్రీనివాస్ గౌడ్ తో కొంపల్లి నివాసితులు బైరి భాస్కర్ గౌడ్ కుమార్తె వైష్ణవి నిశ్చితార్థ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీరియల్ నాయకులు యాది రెడ్డి, రాము గౌడ్, విజయ్ గౌడ్, సురేష్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ, టీజీ ఎమ్ ఐ డి సి అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో కలిసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్య సేవలు, సిటీ స్కాన్, ఎమ్మారై, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులు, ఎమ్మారై, సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్ పై కలెక్టర్ సమీక్ష జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీలింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఏసీ ఫిట్టింగ్, తలుపులు, కిటికీలు తదితర సివిల్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన సీలింగ్, ఏసీ ఫిట్టింగ్, విద్యుత్ సరఫరా, కంప్యూటర్ మార్పులు తదితర పనులను పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సిటీ స్కాన్ యంత్రం ప్రారంభమైనప్పటికీ టెక్నీషియన్ కొరత కారణంగా సేవలు అందుబాటులోకి రాలేదని, వాకింగ్ ఇంటర్వ్యూల ద్వారా సిటీ స్కాన్ టెక్నీషియన్ నియామకం చేపట్టి త్వరితగతిన సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో ఖాళీగా ఉన్న డైస్ భవనంలో ఆఫ్తాల్మాలజీ, సైకియాట్రీ, ఫిజియోథెరపీ, డెంటల్ ఓపీలు ప్రారంభించి రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి 5 పడకల డయాలసిస్ సెంటర్ మంజూరైన నేపథ్యంలో గదులను గుర్తించి నీటి, విద్యుత్, ఏసీ తదితర సౌకర్యాలతో నూతన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాలుగు దిక్కుల చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి చెత్తను సరైన విధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అలాగే ఆస్పత్రికి మూడు వైపులా ఉన్న గేట్ల వద్ద క్యాటిల్ ట్రాప్‌లు ఏర్పాటు చేసి పందులు, కుక్కలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని సూచించా రు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరత్నం, టీజీ ఎమ్ ఐ డి సి ఇంజినీర్ రవి కిరణ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ పర్యటన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలను, మరియు హాస్పిటల్ ను విజిట్ చేయుటకు వచ్చిన అధికారికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మరియు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి పుష్పగుచ్ఛంతో స్వాగతం తెలిపారు. తదనంతరం బాలల హక్కుల కమిషన్ మెంబర్ బోర్ర వచన్ కుమార్ శుక్రవారం భూపాలపల్లి లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను, మైనార్టీ బాలుర పాఠశాలను, ప్రభుత్వ హాస్పిటల్ ను, సింగరేణి ఏరియా హాస్పిటల్ ను, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కాటారంను సందర్శించి, బాలల భవిష్యత్తు కోసం, వారి హక్కుల కోసం ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ బాధ్యతగా విధి నిర్వహించాలని, నేటి బాలలే రేపటి పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించి భవిష్యత్ తరాన్ని బాగు చేయాలని తెలియజేయడం జరిగింది. హాస్పటల్లో బాల రోగుల బాగోగులు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని డిఎం అండ్ హెచ్వో కు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే మైనారిటీ పాఠశాలలోనీ విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడిలోని పౌష్టికాహారం ప్రతి బాలలకు అందే విధంగా చూడాలని సిడిపిఓకు మరియు సూపర్వైజర్ కు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్. హే అనిల్ చంద్రరావు, జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ డిప్యూటీ సూపర్డెంట్ వెంకటరత్నం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా వెటర్నరీ డాక్టర్ కుమారస్వామి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి మరియు చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు అని జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి తెలిపారు తెలిపారు.

# సర్వోదయ చరక సంఘట శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రమౌళి, జెమిని

హనుమకొండ, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో సర్వోదయ చరక సంఘటన ప్రతిశుక్రవారం నిర్వహించుకునే శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు హాజరై శిక్షణ గురించి ఎలా చేయాలనే తపనతో ఆనాటి మహాత్మా గాంధీ జాతీయ దేశ స్వతంత్ర ఉద్యమానికి దారి తీసిన కాలంలో భవిష్యత్తులో అనే ఉద్దేశంతో సంకల్పించిన నాయకత్వానికి దృఢత్వం కలిగి ఉండునని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు బొచ్చు జెమిని. ట్రైనర్స్ ప్రియాంక, భాగాది రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాగర్ పాల్గొన్నారు.




# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హంటర్ రోడ్డు న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్లాక్ లుగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, నీటి సంపులు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యూశాయంపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి వాటర్ సప్లై, ట్యాంకులు ఉన్నాయా అని, ట్రయల్ రన్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ అంబేద్కర్ నగర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ పై ఉన్న వాటర్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించి నీటి సమస్యను వారిని అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్ కు ఆన్ ఆఫ్ పెట్టించాలని ఇండ్లవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులను సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి ఇండ్ల నివాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇళ్ళ సముదాయంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిడబ్ల్యూఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతర ఏర్పాట్లపై సమీక్ష

**సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



గీసుగొండ, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): శుక్రవారం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు జాతర పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీ నుండి జాతర ప్రారంభం కానున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దాదాపు 1కోటి రూ నిధులు వెచ్చించి దేవాలయం వరకు రహదారి విస్తరణ పనులను చేపట్టామని అన్నారు. కొమ్మాల జాతర విజయవంతం చేయాలని కోరారు.

# మాధారంలో రైతు రిజిస్ట్రేషన్, ఆధార్ అనుసంధానం





పరకాల, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): రైతులకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందేలా చేసే ప్రక్రియలో భాగంగా, పరకాల మండలం మాధారం గ్రామంలో శుక్రవారం ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు కార్డు) ప్రక్రియ విజయవంతంగా నిర్వహించబడింది. వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, రైతుల పట్టాదారు పాసు పుస్తకాలకు (రైతు ఐడి కార్డు) వారి ఆధార్ కార్డు మరియు ఫోన్ నంబర్‌లను అనుసంధానం చేయడం జరిగింది.

**ముఖ్య అంశాలు:**

పథకాల వర్తింపు: వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టే వివిధ ప్రభుత్వ పథకాలకు రైతులు అర్హులు కావాలంటే ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అధికారులు వెల్లడించారు. డిజిటలైజేషన్: ఆధార్ అనుసంధానం ద్వారా ప్రభుత్వ సాయం నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. పాల్గొన్న అధికారులు: పరకాల ఏఈఓ ఎ. శైలజ ఈ కార్యక్రమానికి హాజరై రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు శ్రీనివాస్, మురళి, రాజు మరియు ఇతర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకున్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు భూములు సేకరించాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): జిల్లాలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులకు భూ సేకరణపై రెవెన్యూ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, భూ యజమానులకు చట్టబద్ధంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ, నేషనల్ హైవే, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులతో చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని, పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం కీలకమని, అధికారులు ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పిఓ తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధనగిరి గ్రామం, రఘునాథపల్లి మండలాలలో కలెక్టర్ పర్యటనలి



జనగాం జిల్లా, ఫిబ్రవరి 20 తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామాన్ని సందర్శించి, వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని సమగ్రంగా సమీక్షించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న నమోదు విధానం, రైతుల హాజరు, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై, జాతీయ పథకం అయిన పీఎం-కిసాన్ కింద ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు పురోగతిపై వ్యక్తిగతంగా విచారించారు. పథకాల లబ్ధులు సమయానికి అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేయడం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీని సృష్టించి, రైతులకు ప్రత్యక్షంగా విధానాన్ని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ అనేది ప్రతి రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీగా ఉండి, రైతు వద్ద ఉన్న భూములన్నింటి వివరాలను --- అవి ఏ గ్రామం లేదా మండలంలో ఉన్నా సరే --- ఒకే వేదికపై సమగ్రంగా నమోదు చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల నుంచి అమలు చేయబడే అన్ని వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ ఐడీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా పారదర్శకత పెరుగుతుందని, డేటా సమగ్రత మెరుగుపడుతుందని, అర్హులైన రైతులకు నేరుగా లబ్ధి బదిలీ వేగంగా మరియు ఖచ్చితంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి పంచాయతీ కార్యదర్శులకు అదనపు లాగిన్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే, రైతులు స్వయంగా ప్రాథమిక వివరాలను నమోదు చేసుకునే విధంగా సౌకర్యం కల్పించి, తుది ధృవీకరణ మరియు ఆమోదం ాజూా ద్వారా చేయబడే విధానాన్ని అమలు చేస్తే, నమోదు ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా అధికారులపై పని భారం తగ్గి, రైతులకు సౌలభ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అదనంగా, వ్యవసాయ యంత్రీకరణ ప్రాముఖ్యతను ఆయన విపులంగా వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రిక పరికరాల వినియోగం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని, సమయాన్ని, కార్మిక వ్యయాలను ఆదా చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న (ాహీూవీ) పథకం పరికరాలను సబ్సిడీపై పొందవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను ప్రోత్సహించారు. గ్రామంలోని రైతులు తమకు గ్రామంలోనే యూరియాఅందించాలని కోరగా జిల్లా కలెక్టర్ వివరించగా, ణూాని ఖీూా ద్వారా అందిచటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (ణూా), జంగావ్; మండల వ్యవసాయ అధికారి (హీూా), రఘునాథపల్లి; వ్యవసాయ విస్తరణ అధికారి (ూజుా), కొమల్ల, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# సదరం క్యాంపును పరిశీలించిన అదనపు కలెక్టర్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వరంగల్ సందర్శన





వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మర్రిపెల్లి చందన, గోగుల సరితలి ల బృందం వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా గొర్రకుంట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను, పాఠశాల పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రంలో సరైన పోషకాహారం పిల్లలకు అందుతుందా..? కిషోర బాలికలకు అవగాహన కల్పిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత పాఠశాలలోనీ గ్రౌండ్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కిచెన్ రూమ్ పక్కనే బాత్రూమ్స్ ఉండకుండా చూడాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా నడుస్తుందా లేదా అని పరిశీలించారు. అనంతరం పోతురాజుపల్లి లోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించగా విద్యార్థులు చాలా బాగుందని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ఒక రూమును సాధ్యమైనంత త్వరలో తొలగించాలని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబుకు చెప్పారు. తదనంతరం ధర్మారం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ మీటింగ్ కు హాజరై ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనలో, ఉపాధ్యాయులే బాధ్యత తీసుకోవాలని, వృత్తి ధర్మమే కాకుండా వ్యక్తిగతంగా కూడా బాధ్యత తీసుకోవాలని, విద్యార్థి సంపూర్ణ మానసిక అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవీందర్, ప్రధానోపాధ్యాయులు యాప సాంబయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల సందర్శన

చేన్నారావుపేట మండలంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి, స్టోర్ రూమ్ మరియు కిచెన్ లను పరిశుభ్రంగా ఉందా లేదా చూశారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడద ఉందని, కోతులతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. మరియు డైనింగ్ హాల్ 120 మందికే సరిపోయే విధంగా ఉంది అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నాము మాకు ఇబ్బంది అవుతుంది అని చెప్పారు. దీనికి కమిషన్ సభ్యులు కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల విద్యాధికారి సారయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నర్సంపేటలో...

నిరాశ్రయులు మరియు అనాధ బాలల కోసం నిర్వహిస్తున్న సంజీవని ఆశ్రమాన్ని ఈ బృందం సందర్శించింది. అక్కడ పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఏర్పాట్లు పరిశీలించి, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు వారు ఏ ఏ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు , సాయంత్రం వేళల్లో వారి దినచర్య ఏమిటి అని తెలుసుకొని ఆశ్రమ నిర్వాహకులైన డాక్టర్ మోహన్ రావు దంపతులను అభినందించారు.

## జిల్లా ఆసుపత్రిలో...

అనంతరం నర్సంపేటలోని జిల్లా ఆసుపత్రిని సందర్శించి, బాలింతల ఆరోగ్యము, వారికి అందుతున్న సేవల గురించి వాకాబు చేశారు. నవజాత శిశువులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. బాలల హక్కుల కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఏ ఒక్క శిశువు కూడా చనిపోకుండా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, మరియు హాస్పటల్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డా. నిర్మల మరియు డాక్టర్ వనిత లు పాల్గొన్నారు.

ద్వారకపేట రోడ్డులోని మైనార్టీ స్కూలు ను సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు తప్పనిసరి అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీ పాల, డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ బి రమేష్, రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ సతీష్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బృందంతో జిల్లా వైద్యశాఖ ఆరోగ్యాధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ కే. వసుధ మరియు సభ్యులు సుజాత షాహిదా బేగం , మధు, సిడిపిఓలు విద్య, మధురిమ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కే. ఉమా, జిల్లా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బొజ్జ కల్పన, అవుట్ రీచ్ వర్కర్ రాజుల సుమన్ లు కమిషన్ సభ్యులతో పాటు ఉన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ సమిష్టి బాధ్యత

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ బాలల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో, నిరంతర కృషి చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ బృందం శుక్రవారం హనుమకొండకు చేరుకుని, మూడు బృందాలుగా విభజించి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో బాలల సంక్షేమం, రక్షణ చర్యల అమలు తీరును పరిశీలించింది. హనుమకొండ శ్రీనివాస నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, టేక్ హోమ్ రేషన్ పొందుతున్న పిల్లలు మరియు ప్రీ-స్కూల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రీ-స్కూల్ కార్యకలాపాలను పరిశీలించి, పిల్లలతో ముచ్చటించారు. అక్షయపాత్ర పథకం ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రం (బౌద్ధిక వికలాంగుల సంరక్షణ కేంద్రం)ను సందర్శించి మేధో వికలాంగత కలిగిన బాలబాలికల సంరక్షణ, పునరావాసం, ప్రత్యేక విద్యా విధానాల అమలు తీరును పరిశీలించారు. ప్రత్యేక విద్యాబోధకులు, థెరపిస్టులు అందిస్తున్న సేవలను సమీక్షించి, వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికలు, థెరపీ సెషన్లు, జీవన నైపుణ్యాల శిక్షణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, వైద్య పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాలు, రికార్డు నిర్వహణ విధానాలను పరిశీలించారు. పిల్లల సామర్థ్యాలను అభివృద్ధి పరచేందుకు సంస్థ చేస్తున్న కృషిని అభినందిస్తూ, వారి హక్కులు, గౌరవం, సమగ్ర అభివృద్ధి పరిరక్షణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. కంచరకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, అక్కడే ఉన్న జిల్లా విద్యాధికారి శ్రీ గిరిరాజు గౌడ్ తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. సమస్యలకు దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు ప్రారంభించామని తెలిపారు. మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన ప్రధాన ఎజెండా కమిషన్ పర్యటించిందని అన్నారు. వందన గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు మరియు బాలల సంరక్షణ సంస్థల్లో సురక్షిత, బాలహిత, సమగ్ర వాతావరణం నెలకొల్పేందుకు కమిషన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు సందర్శనలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య తో కలిసి నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ గురించి, కాంప్రహెన్సివ్ లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్ (సిఎల్ఎంసి) సేవలను అడిగి తెలుసుకొన్నారు. కాగా కమిషన్ సభ్యుల వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, డెమో అశోక్ రెడ్డి, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా కుంజా సూర్య



ములుగు, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): ములుగు మండలం జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న గుంటూరుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క కుమారుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొని ఇంటికి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. నూతన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసిన వారికి సూర్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్రెం వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్,మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కాసర్ల రాజు, యూత్ నాయకులు మహిపాల్ రెడ్డి, నాంపల్లి సుమన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో డిజిటల్ విప్లవం

### ఏఐ సమ్మిట్‌లో
### తెలంగాణ ప్రగతికి ప్రశంసలు
### సాంకేతికతతో సాగు సంస్కరణలు
### సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో
### రైతులకు ఆధునిక సేవలు



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న సాంకేతికత, డిజిటల్ మౌలిక వసతులపై న్యూఢిల్లీ వేదికగా నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో ప్రస్తావనకు రావడం గర్వకారణమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ వ్యవసాయానికి సాంకేతికతను జోడించడంలో తెలంగాణ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి ఆలోచనల మేరకు వ్యవసాయరంగంలో సాంకేతికత ఆధారిత సంస్కరణలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే వ్యవసాయరంగంలో పలు సాంకేతిక ఆధారిత కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని, రైతులకు సమయానికి ఎరువులు అందించేందుకు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందన్నారు. బ్లాక్ మార్కెటింగ్, అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థను తీసుకువచ్చిందని, శాటిలైట్ మ్యాపింగ్, ఉపగ్రహ ఆధారిత మట్టి విశ్లేషణ, ఐఓటీ సెన్సర్లు, పంట అంచనాలు, వాతావరణ ఆధారిత శాస్త్రీయ సలహా సేవలు వంటి ఆధునిక సాంకేతికతలను రాష్ట్రం విస్తృతంగా వినియోగిస్తోందన్నారు. శాటిలైట్ ద్వారా మట్టి పోషకాలను గుర్తించి, వాటిని ఏఐ మోడలింగ్ ద్వారా విశ్లేషించే పైలట్ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది.

**తెలంగాణ అనుభవం.. ప్రపంచానికి మార్గదర్శకం**

త్వరలోనే ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి, రైతులకు ఖచ్చితమైన మట్టి విశ్లేషణ పంటలకు తగిన శాస్త్రీయ సలహాలు అందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ అనుభవం దేశానికి మాత్రమే కాక ప్రపంచానికి కూడా మార్గదర్శకమని, భవిష్యత్తులో సాంకేతికత ఆధారిత వ్యవసాయ సంస్కరణలలో రాష్ట్రం ముందుండి నాయకత్వం వహిస్తుందన్నారు. జర్మన్ అగ్రికల్చరల్ కౌన్సిలర్ సహా అంతర్జాతీయ నిపుణులు తెలంగాణలో అమలు చేస్తున్న సాంకేతిక విధానాలను ప్రశంసించడం విశేషమన్నారు. డిజిటల్ వ్యవసాయ విస్తరణలో ప్రమాణాలు, పరిపాలన వ్యవస్థ, రైతు–కేంద్రిత ఏఐ వినియోగంపై ప్రధానంగా చర్చించారు. రైతుల విభిన్న గుర్తింపు సంఖ్యలు, భూమి రికార్డుల అసమానతలు, వేర్వేరు వ్యవస్థల మధ్య అనుసంధానం లేకపోవడం, విడివిడిగా ఉన్న సలహా సేవలు వ్యవసాయ డిజిటలైజేషన్‌కు ఆటంకాలుగా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో డిజిటల్ ఫామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే సమగ్ర, ప్రమాణాల ఆధారిత, అంతరాయ రహిత వ్యవస్థ అవసరాన్ని ప్రస్తావించినట్లు వెల్లడించారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ మేకల రాధసుదర్శన్



గోవిందరావుపేట, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన అనిరెడ్డి సమ్మయ్య తల్లి మణెమ్మ ఇటువలే మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధ–సుదర్శన్ విచ్చేసి మణెమ్మ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్, చల్వాయి గ్రామ కార్యదర్శి రాజశేఖర్, సోమలగడ్డ కార్యదర్శి శ్రీధర్,చుంచు భారతి, రాజేశ్వరి మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రవాహం ఉన్నా మోటార్లు ఎందుకు ఆపారు..?




మొదటి పేజీ తరువాయి

మట్టి తీసింది లేదన్నారు. లీకులు తప్ప, రైతు భరోసా ఇవ్వడం లేదు? అన్నారు. యాసంగికి బోనస్ ఇస్తారా ఇవ్వరా? సమాధానం చెప్పలేదు. తక్షణమే అన్ని దేవాదుల మోటార్లు నడపాలని డిమాండ్ చేశారు. మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఒక వైపు గోదావరిలో కావాల్సినంత నీళ్ల ప్రవాహం ఉందన్నారు. ఈరోజు కూడా సమ్మక్క సాగర్ దగ్గర 16 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయన్నారు. నదిలో నీళ్ళు ఉన్నాయి, రైతాంగానికి నీళ్ల అవసరం ఉన్నాయి. కానీ దేవన్నపేట పంప్ హౌజ్ లో మూడు మోటార్లు ఆఫ్ చేసి పెట్టారన్నారు. గత సంవత్సరంలో ఈ పంపులు ఆన్ చేయకపోవడం వల్ల 60 వేల ఎకరాల్లో పంట ఎండి పోయిందన్నారు. గత పది రోజుల నుంచి మోటార్లు ఆగి, నీటి లిఫ్టు ఆగిపోయిందన్నారు. జనగాం, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్ నీళ్లు లేవు. నీళ్లు లేవు అని అన్నారు. గండిరామారం లిఫ్టులు ఆగిపోయాయి. ఇక్కడేమో మోటార్లు నడపడం లేదన్నారు. దేవన్నపేట పంపు హౌజ్ కు వస్తే రిపేర్ ఉంది, సాఫ్ట్ వేర్ ప్రాబ్లం అని చెబుతున్నారన్నారు. వరల్డ్ లార్జెస్ట్ టన్నెల్ ఇది. రామప్ప నుంచి ఉనికి చెర్ల వరకు 49.5 కిలోమీటర్ల టన్నెల్ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి టన్నెల్ పూర్తి చేశామన్నారు. ఈ పంప్ హౌజ్ ప్రపంచంలోనే లోతైన పంపు హౌజ్ 155 మీటర్ల లోతులో ఉందన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల దేవాదుల నీళ్లు అందక వరంగల్ జిల్లా రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఆ రోజైనా, ఈ రోజైనా రైతులకు అన్యాయం చేసింది కాంగ్రెస్, దేవాదుల ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ సమ్మక్క బ్యారేజీ కట్టి 365 రోజులు నీళ్లు తీసుకునే విధంగా రూపకల్పన చేశారన్నారు. ఆనాడు 25 టీఎంసీలు మాత్రమే దేవాదులకు కేటాయింపులు ఉంటే కేసీఆర్ గారు 60 టీఎంసీలకు పెంచి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా ప్రణాళికలు చేసారన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీలు కలిసి దేవాదుల కింద ఇచ్చిన ఆయకట్టు కేవలం 47 వేల ఎకరాలు ఉంటే బిఆర్ఎస్ ఆ ఆయకట్టును 3లక్షల 17 వేల ఎకరాలకు పెంచినందన్నారు. గత ఏడాది భీం ఘన్ పూర్ వద్ద మోటార్లు ఆన్ చేయలేదన్నారు. మే 2024 నాడు మంత్రులు జిల్లాకు వచ్చి 2026 మార్చికల్లా దేవాదుల పూర్తి చేస్తాం అన్నారు, ఇప్పుడు 2026 ఫిబ్రవరి వచ్చింది. కనీసం పది పైసల పని కూడా కాలేదన్నారు. జిల్లా ఎమ్మెల్యే నిద్ర పోతున్నారా? ఎప్పుడు వచ్చే దేవాదుల నీళ్లు ఇప్పుడు ఎందుకు రావు అని ప్రశ్నించారు. గతేడాది మెయింటెనెన్స్ డబ్బులు ఇవ్వకుండా మోసం, ఇప్పుడు ఉన్న మోటార్లు నడపకుండా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతు బంధు ఎగ్గొట్టారు, కరెంట్ కోతలు వచ్చాయి, యూరియా కోసం చెప్పులు లైన్ లో పెట్టే దుస్థితి వచ్చిందన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదటి ఏడాదిలో ఆరు లక్షలు, రెండో ఏడాదిలో ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. మొత్తం 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారా? మంత్రి సమాధానం చెప్పలేదన్నారు. తెలంగాణ హక్కులు కాపాడడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు. రేవంత్ రెడ్డి గోదావరి నీళ్లను చంద్రబాబుకు గురు దక్షిణగా వదులుతున్నారని ఆరోపించారు. మేడిగడ్డ నీళ్లు ఎత్తడం లేదు, దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడం లేదు, సీతమ్మ సాగర్ పూర్తి కాకుండా అక్కడ వదిలేస్తున్నారని అన్నారు. గోదావరి నదిలో తెలంగాణ హక్కులు కాపాడడం లో రేవంత్ రెడ్డి ఫెయిల్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు.

## డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ



మొదటి పేజీ తరువాయి

2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్ వేర్‌గా మాత్రమే కాకుండా ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.

**ఏజెంటిక్ ఏఐ' దృష్టి:**

భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, భూభారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్‌ను సుస్థిరం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ వివాదం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం ఎంత సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిషన్‌లో రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్ కుమార్‌ను నియమించింది. టీటీడీ పరిపాలన లోపాలు, టెండర్ల సమగ్ర పరిశీలన చేసి 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

**నెయ్యి ఘటనలో**

కాగా శ్రీవారి లడ్డూ నెయ్యి ఘటనలో కల్తీ జరిగిందని, కానీ జంతువుల అవశేషాలు కలవలేదని సీబీఐ నివేదికను ప్రభుత్వానికి అందజేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ వేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కమిషన్‌ను తాజాగా నియమించింది. .



## జర్నలిస్టుల అక్రెడిటేషన్ ప్రక్రియ వేగవంతం

### వారం రోజుల్లో జిల్లా కమిటీలను పూర్తికి ఆదేశం




హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): జిల్లాస్థాయి అక్రెడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డీపీఆర్‌వోలను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ విధి విధానాలపై డీపీఆర్‌వోలకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీఓ నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పీఆర్‌వోలకు సూచించారు. జిల్లాస్థాయి అక్రెడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు.

**అధికారులతో సమన్వయం చేసుకోవాలి**

ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రిలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవ్‌డ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రెడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా అక్రెడిటేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు.

**సందేహాల నివృత్తికి కాల్ చేయండి**

ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డీపీఆర్‌వోలు సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రెడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డీ.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. అర్హత గల జర్నలిస్టులు https://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే సెల్ నెం.9154170881ను సంప్రదించాలని తెలియజేశారు.

## గురుకులాల ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని సాంఘీక సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురుకుల విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వాటిని వేగంగా పరిష్కరించడంతో పాటు మెరుగైన పర్యవేక్షణ చేయాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించించింది. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడానికి నోడల్ అధికారులను నియమించాలని ఈ మేరకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్‌ను ముందుగానే తయారు చేసి వాటిని జిల్లా షెడ్యూల్‌కు అనుగుణంగా సంబంధిత అన్ని విభాగాలకు అందజేయాలని స్పష్టం చేసింది.

**నివేదికలు వెంటనే అప్ లోడ్:**

నోడల్ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తనిఖీలు నిర్వహించాలని విద్యా సంస్థల సరైన పనితీరును నిర్ధారించడానికి ఆకస్మిక సందర్శనలను కూడా నిర్వహిస్తారని ఈ ఆదేశాల్లో వెల్లడించింది. అధికారులు గురుకుల పాఠశాలలను సందర్శించిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకోవడానికి తనిఖీ నివేదికలను తయారు చేసి వెంటనే అప్‌లోడ్ చేయాలని పేర్కొంది. ఏ చర్యలు తీసుకున్నారో వెంటనే తెలియజేయాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. తీసుకున్న చర్యల నివేదికను ప్రతి నెల అయిదో తేదీలోపు సంబంధిత విభాగాధిపతులు, కార్యదర్శులకు తప్పకుండా సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది.

## కస్తూర్బా గురుకులంలో "ఫుడ్ పాయిజన్ కలకలం"



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లాలోని రేగోడ్ కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. ఉదయం టిఫిన్ చేసిన అనంతరం 22 మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. వీరితో పాటు ముగ్గురు ఉపాధ్యాయులు కూడా అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు కావడంతో పాఠశాల సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. వెంటనే వారిని రేగోడ్ పీహెచ్సీకి తరలించారు. రేగోడ్ ప్రభుత్వాసుపత్రిలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు చికిత్స అందిస్తున్నారు. ఇటీవల పలు పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యల తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


# సూపర్ 8 కోసం టీం ఇండియా భారీ మార్పులు!

టీ' 20 ప్రపంచ కప్ 2026లో సూపర్ 8 దశ పోటీ ఫిబ్రవరి 21న ప్రారంభమవుతుంది. తదుపరి దశకు చేరుకునే ఎనిమిది జట్లను నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. టీం ఇండియా తన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచి గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీం ఇండియా స్పష్టంగా బాగా రాణిస్తోంది, కానీ ఖూాూ, నెదర్లాండ్స్ వంటి జట్లు భారత బౌలింగ్ లోపాలను బహిర్గతం చేశాయి. ఇది కాస్త ఆందోళన కలిగిస్తోంది. గ్రూప్ దశలో, ఇషాన్ కిషన్ నుంచి వరుణ్ చక్రవర్తి, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వరకు అందరూ బాగా రాణించారు. అయితే, కొంతమంది ఆటగాళ్ళు అంచనాలను అందుకోలేకపోయారు. వారి ప్రదర్శన ఆధారంగా సూపర్ 8 నుంచి ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉంది. వారిలో ముగ్గురు ఆటగాళ్ల పేర్లు ఎక్కువగా వినిపిస్తోంది. 2025లో అభిషేక్ శర్మ 859 పరుగులు చేశాడు. అదే బ్యాట్స్‌మన్ 2026 ు20 ప్రపంచ కప్‌లో మొదటి మూడు ఇన్నింగ్స్‌లలో తన ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. దీంతో ఏం జరుగుతోందనే అనుమానం చాలా మందిలో కనిపిస్తోంది. ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఇప్పటికే 0 పరుగులకే హ్యాట్రిక్ అవుట్‌లను సాధించాడు. గ్రూప్ దశ కంటే సూపర్ 8 దశ చాలా కఠినంగా ఉంటుంది. జట్టుకు గట్టి సవాల్‌గా మారనుంది. అభిషేక్ పేలవమైన ఫామ్ టీమ్ ఇండియా ప్రపంచ కప్ గెలవాలనే ఆశలకు ఆటంకం కలిగించక ముందే అతన్ని ప్లేయింగ్ 11 నుంచి తొలగించే అవకాశం ఉంది. గ్రూప్ దశలో రింకు సింగ్ నాలుగు మ్యాచ్‌లు కూడా ఆడాడు. USAతో జరిగిన మ్యాచ్‌లో, అతను 14 బంతుల్లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పటి నుంచి అతను మూడు ఇన్నింగ్స్‌లలో 6, 4, 4 బంతులను ఎదుర్కొన్నాడు. అతనికి ఎక్కువగా 7 స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. కానీ వాషింగ్టన్ సుందర్ రాకతో, రింకును ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించవచ్చు. రింకు ఎక్కువ బంతులు ఆడలేదు, కాబట్టి అతను పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అయితే, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌లో కూడా ఇలాంటి పాత్ర పోషించగలడు, అతని రాక బౌలింగ్ విభాగాన్ని పటిష్టం అవుతుంది. అర్ష్‌దీప్ సింగ్ ఆడతాడా లేదా కొత్త ఆటగాడు ఆడతాడా అనేది పిచ్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. శ్రీలంకలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో, టీమ్ ఇండియా అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టి, అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా ఇద్దరు ప్రధాన పేసర్ల పాత్ర పోషిస్తున్నారని స్పష్టంగా చూపించాయి. భారత్ మొదటి సూపర్ 8 మ్యాచ్ నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది, కానీ రెండో మ్యాచ్ చెన్నైలో జరుగుతుంది. ఇక్కడ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. భారత జట్టులోకి అర్ష్‌దీప్‌ను డ్రాప్ చేసి అదనపు స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకుంటే ఆశ్చర్యం లేదు.





## భారత్ సెమీస్ చేరదు

### పగటి కలలు కంటున్న పాక్ క్రికెటర్!




టీ20 వరల్డ్ కప్ 2026 కీలక దశకు చేరుకుంది. లీగ్ దశ ముగిసి సూపర్-8 సమరానికి తెరలేస్తున్న వేళ మైదానంలో ఆట కంటే ముందే మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌కు చెందిన మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ టీమిండియాపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో కార్చిచ్చు రేపుతున్నాయి. టీమిండియా సెమీఫైనల్‌కు చేరే అవకాశమే లేదంటూ ఆయన చేసిన జోస్యంపై క్రికెట్ అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. లీగ్ దశలో టీమిండియా అజేయంగా నిలిచినప్పటికీ.. మహ్మద్ ఆమిర్ మాత్రం భారత బ్యాటింగ్ వైఫల్యాలనే ప్రధానంగా ప్రస్తావించారు. పాకిస్థాన్‌తో జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మినహా, మిగిలిన లీగ్ మ్యాచ్‌ల్లో భారత టాపార్డర్ తడబడిందని ఆయన విమర్శించారు. అమెరికా, నమీబియా వంటి జట్లతో ఆడినప్పుడు కూడా బ్యాటింగ్ లైనప్ కుప్పకూలిందని.. ఇలాంటి ప్రదర్శనతో బలమైన జట్లు ఉండే సూపర్-8లో నెగ్గుకురావడం అసాధ్యమని ఆమిర్ అభిప్రాయపడ్డారు. "భారత్ సెమీస్ చేరదు.. ఇది రాసి పెట్టుకోండి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కసుతో కూడినవిగా కనిపిస్తున్నాయి. మహ్మద్ ఆమిర్ తన విశ్లేషణలో టీమిండియాను పక్కన పెట్టి, ఇతర జట్లకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న ఫామ్ ప్రకారం దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఏ జట్టునైనా ఓడించే సత్తా ఈ రెండు జట్లకు ఉందని, గ్రూప్-1 నుంచి ఇవే సెమీస్‌కు వెళ్తాయని జోస్యం చెప్పారు. 2024 డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ కంటే, ఈ జట్లే నిలకడగా ఉన్నాయని అమీర్ వాదించడం గమనార్హం. భారత్ తన సూపర్-8 ప్రయాణంలో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాల్సి ఉంది. మరోవైపు పాకిస్థాన్ తన గ్రూపులో న్యూజిలాండ్, ఇంగ్లాండ్ వంటి జట్లతో తలపడనుంది. లీగ్ దశలో పాక్‌పై ఘనవిజయం సాధించిన ఉత్సాహంలో ఉన్న టీమిండియా, మహ్మద్ ఆమిర్ కామెంట్స్‌ను పక్కన పెట్టి మైదానంలో సమాధానం చెప్పాలని కసిగా ఉంది. మహ్మద్ ఆమిర్ వ్యాఖ్యలపై భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా గట్టి కౌంటర్లు ఇస్తున్నారు. "ముందు మీ జట్టు సంగతి చూసుకోండి" అంటూ ఎద్దేవా చేస్తున్నారు. 2024 వరల్డ్ కప్ గెలిచినప్పటి నుంచి టీమిండియా వరుస విజయాలతో దూసుకుపోతోందని, పాక్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కేవలం అసూయతోనే ఇలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌ను తక్కువ అంచనా వేయడం అమీర్ అవివేకమని ఫ్యాన్స్ హెచ్చరిస్తున్నారు.



## గౌరవప్రదంగా వీడ్కోలు పలికిన కోచ్ జోనాథన్ ట్రోట్

ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌ను ప్రపంచ వేదికపై ఓ శక్తివంతమైన జట్టుగా నిలబెట్టిన కోచ్ జోనాథన్ ట్రోట్ తన పదవీకాలాన్ని ముగించారు. టీ20 ప్రపంచ కప్ 2026లో ఆఫ్ఘనిస్తాన్ ప్రయాణం గ్రూప్ దశలోనే ముగిసినప్పటికీ.. కెనడాపై గెలుపుతో గౌరవప్రదంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రోట్ తన మనసులోని మాటలను పంచుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. తను కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడం వెనుక ఉన్న కథను జోనాథన్ ట్రోట్ గుర్తుచేసుకున్నారు. "నిజానికి ఈ పదవి నాకంటే ముందు నా సహచరుడు గ్రాహం థోర్ప్‌కు దక్కాల్సింది. కానీ ఆయన ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ బాధ్యత తీసుకోలేకపోయారు. అలా అదృష్టవశాత్తూ 2022లో ఈ అవకాశం నా తలుపు తట్టింది. దాన్ని నేను పూర్తి ఉత్సాహంతో స్వీకరించాను. ఈ నాలుగేళ్ల ప్రయాణం నా జీవితంలో మర్చిపోలేనిది" అని జోనాథన్ ట్రోట్ పేర్కొన్నారు. మైదానంలో విజయాల కంటే, ఆటగాళ్ల వ్యక్తిగత జీవితాల్లో వచ్చిన మార్పులే తనకు ఎక్కువ సంతృప్తిని ఇచ్చాయని ట్రోట్ అన్నారు. "ఈ క్రికెట్ ద్వారా ఆటగాళ్లు తమ కుటుంబాల తలరాతలను మార్చుకోవడాన్ని దగ్గర నుంచి చూశాను. వారి జీవితాల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల్లో నేను ఒక చిన్న భాగం కావడం నాకు దక్కిన గొప్ప గౌరవం. నేను ఈ ఆటను ఎంతలా ప్రేమిస్తున్నానో నా ఆటగాళ్లకు అర్థమైందని భావిస్తున్నాను." అని భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుత ప్రపంచకప్ ప్రదర్శనపై స్పందిస్తూ.. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌ను ఆయన ప్రస్తావించారు. "దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మేము దురదృష్టవశాత్తూ ఓడిపోయాం. ఒకవేళ ఆ మ్యాచ్ గెలిచి ఉంటే సూపర్-8 సమీకరణాలు మరోలా ఉండేవి. ఏదేమైనా భవిష్యత్తులో ఈ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. జోనాథన్ ట్రోట్ కోచ్‌గా ఉన్న సమయంలోనే ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ స్వర్ణ యుగాన్ని చూసింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లను ఓడించి సంచలనం సృష్టించింది. 2024 టీ20 ప్రపంచకప్‌లోఆస్ట్రేలియాపై చారిత్రాత్మక విజయం సాధించి తొలిసారి సెమీఫైనల్‌కు చేరింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రశ్రేణి జట్లను ఓడించి ప్రపంచ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. వచ్చినప్పుడు ఒక విదేశీయుడిగా వచ్చిన జోనాథన్ ట్రోట్, వెళ్లేటప్పుడు ప్రతి ఆఫ్ఘన్ క్రికెట్ అభిమాని గుండెల్లో ఒక హీరోగా నిలిచిపోయారు. కెనడాతో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇబ్రహీం జద్రాన్ తన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ట్రోట్‌కు అంకితం ఇవ్వడం, ఆయన పట్ల ఆటగాళ్లకు ఉన్న గౌరవానికి నిదర్శనం.

## పెద్ద జట్లకు జింబాబ్వే వార్నింగ్ బెల్స్!




క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఒకప్పుడు పసికూనగా భావించిన జట్టు ఏకంగా ప్రపంచ విజేతలకే చుక్కలు చూపిస్తుంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో సరిగ్గా ఇదే సీన్ రిపీట్ అవుతోంది. గ్రూప్ స్టేజ్ మ్యాచులు మొదలైనప్పుడు జింబాబ్వే జట్టు సూపర్ 8కి వెళ్తుందని ఎవరు కూడా అంచనా వేసి ఉండరు. కానీ ఎవరి అంచనాలకు అందకుండా ఆ జట్టు అత్యుత్తమ క్రికెట్ ఆడుతూ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో జింబాబ్వే జట్టు చూపించిన కసి, పోరాట పటిమ చూస్తుంటే ఇప్పుడు పెద్ద జట్లకు కూడా వణుకు మొదలైంది. అంతా అయిపోయింది! అనుకున్న కథను మళ్లీ మొదటి నుంచి రాస్తూ, సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్న ఆ జట్టు ప్రస్థానం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో గత కొన్ని ఏళ్లు చాలా ఇబ్బందికరంగా సాగాయి. ముఖ్యంగా 2024 టీ20 వరల్డ్ కప్?కు కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం ఆ జట్టు అభిమానులను తీవ్రంగా కలిచివేసింది. టీమ్ మేనేజ్?మెంట్?లో సరైన ప్రణాళికలు లేకపోవడం, జింబాబ్వే క్రికెట్ బోర్డులో చోటు చేసుకున్న కొన్ని ఆర్థిక పరమైన ఆరోపణలు జట్టు పర్ఫార్మెన్స్?పై భారీ ప్రభావాన్ని చూపాయి. సరైన వనరులు లేక, ఆటగాళ్ల మధ్య సమన్వయం కుదరక ఆ జట్టు ఒక దశలో పతనానికి చేరువైంది. కానీ ఆ ఒడుదొడుకుల నుంచి గుణపాఠం నేర్చుకున్న బోర్డు, తన వ్యూహాలను పూర్తిగా మార్చేసింది. పక్కా ప్రణాళికలతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఈసారి వరల్డ్ కప్?కు అర్హత సాధించింది. అంతేకాకుండా ఈసారి టోర్నీ?లో ఎలాగైనా తమ సత్తా చాటాలని పట్టుదలతో బరిలోకి దిగింది. ఈసారి గ్రూప్ స్టేజ్?లో జింబాబ్వే ఆట తీరు చూస్తుంటే ప్రతి మూమెంట్?లోనూ గెలుపు కోసమే ఆడుతున్నట్లు అనిపించింది. గ్రూప్ దీలో బలమైన ప్రత్యర్థిగా ఉన్న ఆస్ట్రేలియా జట్టుకే దిమ్మతిరిగే స్ట్రోక్ ఇచ్చింది. ఆసీస్ లాంటి దిగ్గజ జట్టును ఓడించి టోర్నీ నుంచి ఇంటికి పంపడంలో జింబాబ్వే కీలక పాత్ర పోషించింది. అదేదో గాలివాటానికి వచ్చిన విజయం అనుకునేలోపే శ్రీలంకను చిత్తు చేసి మరో సంచలనం సృష్టించింది. శ్రీలంక జట్టు మంచి ఫామ్?లో ఉండటమే కాకుండా తమ సొంత గడ్డపై ఆడుతున్నా, జింబాబ్వే ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. ఇటీవల చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్?లో లంక నిర్దేశించిన 179 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.3 ఓవర్లలోనే ఛేదించి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ వరుస విజయాలతో గ్రూప్? బీ లో ఒక్క ఓటమి కూడా లేకుండా టేబుల్ టాపర్?గా నిలిచి సూపర్ 8 దశకు సగర్వంగా దూసుకెళ్లింది. ఈ విజయాల్లో జింబాబ్వే కీలక ఆటగాళ్ల పాత్ర ఎంతో ఉంది. బ్యాటింగ్?లో బ్రయాన్ బెన్నెట్ నిలకడగా రానిస్తూ జట్టుకు వెన్నెముకలా నిలుస్తున్నాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచులో 63 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించాడు. ఇక కెప్టెన్ సికందర్ రజా తన అనుభవంతో బ్యాటింగ్, బౌలింగ్?లో రాణిస్తూ లంకపై 45 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. బౌలింగ్ విభాగంలో బ్లెస్సింగ్ ముజర్బానీ నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థులను వణికిస్తున్నాడు. శ్రీలంకపై కూడా ముజర్బానీ 2 వికెట్లు తీసి తన సత్తా చాటారు. బ్రాడ్ ఎవాన్స్, రిచర్డ్ నగరావ వంటి బౌలర్లు కూడా పరిస్థితిని బట్టి వికెట్లు తీస్తూ ప్రత్యర్థి టీమ్స్‌ని కట్టడి చేస్తున్నారు. ఇప్పుడు టాప్ జట్లతో సూపర్ - 8 లో జింబాబ్వేకు అసలైన పరీక్ష ఎదురుకాబోతోంది. అయితే ఆ జట్టును ఇప్పుడు ఏ టీమ్ కూడా తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదు. గ్రూప్ స్టేజ్?లో ప్రదర్శించిన పోరాట పటిమతో జింబాబ్వే ఇప్పుడు ఇతర జట్లకు వార్నింగ్ బెల్స్ మోగించింది. సూపర్ 8లో జింబాబ్వేతో తలపడనున్న టీమ్‌ఇండియా, సౌతాఫ్రికా, వెస్టిండీస్ వంటి జట్లు చాలా సీరియస్ గా ప్లాన్ చేసుకుంటున్నాయి. ఏ మాత్రం లైట్ తీసుకున్నా జింబాబ్వే మరోసారి షాక్ ఇచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని బట్టి తమ ఆటను మార్చుకుంటూ, తడబడకుండా ఆడుతున్న జింబాబ్వే ఇప్పుడు టోర్నీలో మోస్ట్ డేంజరస్ టీమ్?గా మారిపోయింది. సెమీస్ బెర్త్ కోసం జరిగే పోరులో జింబాబ్వే ఏ పెద్ద జట్టును ఇంటికి పంపిస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ మూడు మ్యాచుల్లో జింబాబ్వే గనుక తమ ఫామ్?ను కొనసాగిస్తే సెమీ ఫైనల్స్?కు చేరి కొత్త రికార్డు సృష్టించడం ఖాయం. ఏదేమైనా జింబాబ్వే ప్రయాణం ఈ వరల్డ్ కప్?కే హైలైట్?గా నిలిచింది. మరి సూపర్ 8 లో ఈ పసికూన ఇంకెన్ని సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## కోచ్‌తో పాక్ కెప్టెన్ వాగ్వాదం

టీ20 వరల్డ్ కప్ 2026లో నమీబియాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా డగౌట్‌లో ఆగ్రహానికి గురైన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ఆఘా ఏదో విషయంపై కోపంతో బాటిల్ విసిరేయడం కనిపించగా, అతడి పక్కనే బాబర్ ఆజమ్, హెడ్ కోచ్ మైక్ హెస్సన్ నిలబడి ఉన్నారు. ఆఘా ఆగ్రహానికి కారణం ఏమిటన్నది ఇప్పటికీ స్పష్టంగా తెలియరాలేదు. అయితే, ఆ సమయంలో హెస్సన్ ఆశ్చర్యానికి గురై, ఆఘాకు శాంతంగా ఉండాలని సూచించినట్లు వీడియోలో కనిపిస్తోంది. ఆ మాటలకు ఆఘా తల ఊపుతూ అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ వీడియోపై స్పందించిన మాజీ భారత క్రికెటర్ ప్రియాంక్ పంచాల్.. ఇది ఎంతో "బాధాకరం"గా అభివర్ణించాడు. విదేశీ కోచ్‌లతో పాకిస్థాన్ జట్టుకు ఉన్న సంస్కృతి, వ్యవహారశైలి పట్ల కూడా ఆయన ప్రశ్నలు సంధించాడు. "మైక్ హెస్సన్, సల్మాన్ ఆఘా వాగ్వాద వీడియో బాధాకరం. హెస్సన్ ఇటీవలి కాలంలో అత్యంత చురుకైన క్రికెటర్లలో ఒకరు. అవసరమైన గౌరవం ఇవ్వలేని పరిస్థితుల్లో పాకిస్థాన్ ఆర్థర్, కిర్‌స్టెన్, గిల్లెస్పీ లాంటి అనుభవజ్ఞులైన విదేశీ కోచ్‌లను ఎందుకు తీసుకుంటోంది?" అని పంచాల్ 'ఎక్స్'లో రాసుకొచ్చాడు. మ్యాచ్ విషయానికి వస్తే, పాకిస్థాన్ నమీబియాపై 102 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి టీ20 వరల్డ్ కప్ సూపర్-8 దశకు అర్హత సాధించింది. తప్పనిసరిగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 58 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేసి రికార్డుల్లోకి ఎక్కాడు. టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో సెంచరీ సాధించిన రెండో పాకిస్థాన్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఫర్హాన్ సెంచరీతో పాకిస్థాన్ 3 వికెట్లకు 199 పరుగులు చేసింది. అనంతరం నమీబియాను 97 పరుగులకే ఆలౌట్ చేసి తదుపరి దశకు దూసుకెళ్లింది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ సల్మాన్ ఆఘా మాట్లాడుతూ, "ఇది సంపూర్ణ ప్రదర్శన. పవర్‌ప్లేలో, మధ్య ఓవర్లలో కూడా బాగా బ్యాటింగ్ చేశాం. ఫర్హాన్ కొంతకాలంగా మంచి ఫామ్‌లో ఉన్నాడు. అతడు సెంచరీ చేయడం ఆనందంగా ఉంది. మేం మంచి క్రికెట్ ఆడుతున్నాం. మన వద్ద నాణ్యమైన స్పిన్నర్లు, బ్యాటింగ్ చేయగల ఆల్‌రౌండర్లు ఉన్నారు. శ్రీలంకలో ఇలాంటి స్పిన్నర్లు ఉంటే పేస్ బౌలింగ్ గురించి ఎక్కువగా ఆందోళన అవసరం లేదు," అని అన్నారు.



# ముంబైలో ఉండి.. చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా

## కపుల్ ఫ్రెండ్లీ మరో గీతాంజలి అంటూ ప్రభాస్ కితాబు

నటుడు ప్రభాస్ ఫుడ్ లవర్...ఆయన వెరైటీ ఫుడ్ ఇష్టపడతారు. అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష్' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి మీరు మాములు వాళ్లు కాదండీ' అంటూ చేసిన కామెంట్స్‌ను ప్రభాస్ గుర్తుచేసుకున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని అగ్రనటుడు ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు. నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్‌ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని అంటూ 'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నానన్నారు. పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన్' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను అన్నారు.మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన 'వర్షం' డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.



# ఉస్తాద్ నుంచి 22న మరో సాంగ్ విడుదల

గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ – డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రమోషన్స్‌లో జోష్ పెంచింది. ఇప్పటికే ఓ పాటను రిలీజ్ చేయగా.. తాజాగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' సాంగ్ ప్రోమోను పంచుకుంది. పూర్తిపాటను ఈ నెల 22న విడుదల చేయనుంది. విజువల్స్, మ్యూజిక్‌ని బట్టి ఈ సాంగ్ పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది.



# యశ్ టాక్సిక్ టీజర్ విడుదల

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్'. 'ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజెబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా, మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. విరోధం పెట్టుకొని బతకలేవు.. పట్టుదల వదిలేయ్ అనే డైలాగులతో మోస్ట్ వైలెంట్‌గా రాయాపాత్రలో యశ్ కనిపించారు.



# రప్ఫాడిస్తోన్న కీర్తి సురేష్!

టాలీవుడ్ లో కీర్తి సురేష్ జర్నీ ఎలా ప్రారంభమై ఎలాంటి టర్నింగ్ లు తీసుకుందో చెప్పాల్సిన పనిలేదు. -మహానటి- తర్వాత కెరీర్ ఒకలా సాగుతుందనుకుంటే? అందుకు భిన్నంగా ప్రయాణం మందుకు సాగింది. కేవలం డీసెంట్ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరవ్వాలనుకున్న అమ్మడి స్ట్రాటజీ కొంత వరకూ వర్కౌట్ అయింది. కానీ ఇలాగే కొనసాగితే మొదటికే ముప్పు వస్తుందని భావించిన అమ్మడు ఒక్కసారిగా ట్రాక్ మార్చేసింది. వడి వడిగా గ్లామర్ పాత్రల వైపు అడుగులు వేసింది. అదే సమయంలో వివాహం అవ్వడం కలిసొచ్చింది. అప్పటికే పెళ్లైన భామలకు ఇండస్ట్రీలో డిమాండ్ ఏర్పడటంతో? కీర్తి సురేష్ కి కూడా అవకాశాలు మెరుగు పడ్డాయి. మునుపటి కంటే కొత్త అవకాశాలు అందుకోవడంలో వేగం పుంజుకుంది. 2024 లో నాలుగు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. అటుపై ఏడాది రెండు సినిమాలతో అలరించింది. ఇదే సమయంలో బాలీవుడ్ ఎంట్రీ కూడా జరిగిపోయింది. అయితే డెబ్యూ అక్కడ ఆశించిన ఫలితాలు సాధించలేదు. అలాగని నటించిన సినిమాలన్నీ విజయం సాధించాయా? అంటే అదీ జరగలేదు. తన పాత్ర వరకూ న్యాయం చేసినా ఫైనల్ ఔట్ పుట్ ప్రేక్షకుల్ని నిరాశ పరిచింది. ఇందులో కీర్తి తప్పిందం ఎక్కడా కనిపించలేదు. తాజాగా అమ్మడి కిట్టీలో చాలా ప్రాజెక్ట్ లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం తమిళ్ లో -కన్నైవేడి- అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో -తొట్టమ్- అనే మరో చిత్రంలోనూ నటిస్తోంది. తెలుగులో -రౌడీ జనార్ధన- తోనూ బిజీగా ఉంది. ఇవి గాక వెంకటేష్ హీరోగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రంలోనూ ఈ భామనే హీరోయిన్ గా పరిశీలిస్తున్నారు. ఇంత వరకూ ఈ జోడీ వెండి తెరపై కనిపించలేదు. ఈ నేపథ్యంలో ఆజోడీపై ఆసక్తి నెలకొంది. అలాగే -మహేంద్రగిరి వానర-లోనూ అతిథి పాత్రలో నటిస్తోంది. తాజాగా కోలీవుడ్ లో మరో రెండు ప్రాజెక్ట్ లకు సైన్ చేసినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. అలాగే హిందీలో కూడా ఓ సినిమాకు కమిట్ అయిందని ప్రచారం జరుగుతోంది. మాలీవుడ్ లో కూడా ఓ సీనియర్ స్టార్ కు జోడీగా నటిస్తుందని వార్తలొస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లకు సంబంధించి అధికారికంగా విషయం వెల్లడి కావాల్సి ఉంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో కీర్తి సురేష్ ఇంత బిజీ గా మారుతుందని తాను కూడా ఊహించి ఉండదు. అమ్మడికి వెంకటేష్ ప్రాజెక్ట్ కీలకమైంది. ఇందులో వెంకీకి జోడీగా సెట్ అయితే గనుక మిగతా సీనియర్ హీరోల సరసన ఛాన్సులు అందుకో వడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే చిరంజీవి, రజనీకాంత్ లాంటి స్టార్స్ చిత్రాల్లో కీలక పాత్రల్లో నటించిన సంగతి తెలిసిందే.

# కామెడీ ట్రాక్‌లో హే బలవంత్..



ప్రేక్షకులను అలరిస్తే చాలు పెద్ద స్టార్ కాస్ట్ లేకపోయినా చిన్న సినిమాలు కూడా థియేటర్లలో రాణిస్తాయి. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' విజయాలే దానికి నిదర్శనం. ఆ సినిమాలను విడుదల చేసిన బన్నీ వాస్, వంశీ నందిపాటి మరోసారి కలిసి సుహాస్ నటించిన 'హే బల్‌వంత్' చిత్రాన్ని తీసుకొచ్చారు. సీక్రెట్ బిజినెస్ కాన్సెప్ట్‌తో చేసిన ప్రమోషన్స్ ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. కృష్ణ (సుహాస్) చిన్నప్పటి నుంచే తండ్రి బల్‌వంత్ (నరేష్) చేస్తున్న బిజినెస్ చేయాలని నిర్ణయించుకుంటాడు. కానీ ఆ వ్యాపారం ఏమిటో అతనికి తెలియదు. దాన్ని దాచేందుకు బలవంత్ అతడిని బోర్డింగ్ స్కూల్‌లో పెడతాడు. చదువు పూర్తయ్యాక ఇంటికి వచ్చిన కృష్ణ, అనారోగ్యానికి గురైన తండ్రి స్థానంలో బిజినెస్ బాధ్యతలు తీసుకోవడానికి ఆఫీస్‌కు వెళ్తాడు. ఆ వ్యాపారాన్ని కళ్లారా చూసిన అతనికి పెద్ద షాక్ ఎదురవుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏమిటి? ఆ వ్యాపారం అతని ప్రేమ, తండ్రితో ఉన్న బంధాలపై ఎలాంటి ప్రభావం చూపిందనేదే కథ.నవ్విస్తూనే మనసులను హత్తుకునే కథ చెప్పాలనే ప్రయత్నం చేశాడు దర్శకుడు గోపి అచ్చర. ఈ ప్రయత్నం చాలా వరకు సక్సెస్ అయ్యింది. ఫస్ట్ హాఫ్‌లో సీక్రెట్ బిజినెస్ కామెడీ బాగా వర్క్ అవుతుంది. కృష్ణ బిజినెస్ ఐడియాలు, లవ్ ట్రాక్ సరదాగా సాగుతాయి. ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ప్రకృతి వైద్యం ఎపిసోడ్ మంచి నవ్వులు పంచుతుంది. సుహాస్, సుదర్శన్, వెన్నెల కిశోర్ కలిసి చేసిన కామెడీ ట్రాక్ హైలెట్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ కథపై ఆసక్తిని మరింత పెంచుతుంది. సీక్రెట్ బిజినెస్ నేపథ్యంతో సాగిన కథ సెకండ్ హాఫ్‌లో కిడ్నాప్ డ్రామా వైపు మళ్లుతుంది. ÷న్నెల కిశోర్ లవ్ ట్రాక్, అజయ్ ఘోష్ ఇంట్లో జరిగే సన్నివేశాలు వినోదాన్ని అందిస్తాయి. డెడ్ బాడీ చుట్టూ నడిచే ఎపిసోడ్ ఇంకా బెటర్ గా వుండాల్సింది. చివరి ఇరవై నిమిషాల్లో తండ్రి–కొడుకుల భావోద్వేగాన్ని బలంగా చూపించాలనే ప్రయత్నం ఆకట్టుకునేలా ఉంటుంది. సుహాస్ తనకు సూటయ్యే పాత్రలో మరోసారి మెప్పించాడు. కామెడీతో పాటు ఎమోషన్ సీన్స్‌లో కూడా ఆకట్టుకున్నాడు. శివానీ నాగారం మిత్ర పాత్రలో ఉత్సాహంగా కనిపించింది. నరేష్‌కు ఇచ్చిన ఎలివేషన్ సన్నివేశాలు వినోదంగా ఉంటాయి. సుదర్శన్ కామెడీ టైమింగ్ బాగా వర్క్ అయ్యింది. వెన్నెల కిశోర్, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్ పాత్రలు కథకు వినోదాన్ని జోడించాయి. వివేక్ సాగర్ సంగీతంలో పాటలు అంతగా గుర్తుండకపోయినా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొన్ని సన్నివేశాలకు బలం ఇచ్చింది. సినిమాటోగ్రఫీ డీసెంట్‌గా ఉంది. ఎడిటింగ్ పదునుగానే వుంది. కథకు తగ్గ నిర్మాణ విలువలు కనిపించాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463